మొజాయిక్ — ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com
WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త





: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

04-11-2025,మంగళవారం

# ఆంధ్రకు మరోసారి వర్షాల ముప్పు



**విజయవాడ, నవంబర్04:** ఇటీవలి మొంథా తుపాను ప్రభావం తగ్గకముందే, రాష్ట్ర వాతావరణ శాఖ మరోసారి వర్ష సూచన ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్‌లోని అనేక జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. ఏపీ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ సమాచారం ప్రకారం, మంగళవారం కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశముంది. మిగిలిన జిల్లాల్లో మాత్రం తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. వర్షం కురిసే సమయంలో ఉరుములు, మెరుపులు సంభవించే అవకాశం ఉండటంతో ప్రజలు సురక్షిత ప్రదేశాల్లోనే ఉండాలని సూచించింది. అలాగే రైతులు, కూలీలు వర్ష సమయంలో చెట్ల కింద నిలబడకూడదని స్పష్టంగా హెచ్చరించింది. ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ యానాం ప్రాంతాల్లో వాతావరణంఈరోజు, రేపు: తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. కొన్నిచోట్ల మెరుపులు సంభవించవచ్చు. ఎల్లుండి: కొన్నిప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరువర్షాలు పడేఅవకాశం ఉంది. ఉరుములు, మెరుపులు నమోదయ్యే అవకాశమూ ఉంది. దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ వాతావరణ సూచనఈరోజు: తేలికపాటి వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. రేపు: కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. మెరుపులు కూడా సంభవించవచ్చు. >>2

# లండన్‌లో కీలక ఒప్పందం

## .హిందుజా గ్రూప్‌తో రూ. 20 వేల కోట్ల పెట్టుబడులు



- .విశాఖలో పవర్ ప్లాంట్ విస్తరణ, రాయలసీమలో గ్రీన్ ప్రాజెక్టులు
- .ఎలక్ట్రిక్ వాహనాల హబ్‌గా ఏపీ రూపకల్పన
- .ఫాస్ట్‌ట్రాక్ విండో ద్వారా ప్రాజెక్టుల వేగవంతం
- .టెక్నాలజీ, సెమీకండక్టర్ రంగాలపై దృష్టి

**విజయవాడ, నవంబర్04:** లండన్ పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, హిందుజా గ్రూప్ ప్రతినిధులతో జరిగిన కీలక సమావేశంలో రాష్ట్ర అభివృద్ధికి పెద్ద ఊతం ఇచ్చే పెట్టుబడి ఒప్పందం కుదిరింది. ఇరువురి మధ్య రూ. 20 వేల కోట్ల విలువైన పెట్టుబడి ప్రణాళికపై అంగీకారం సాధించబడింది. ఈ పెట్టుబడులు ప్రధానంగా ఇంధన, పునరుత్పాదక శక్తి, ఎలక్ట్రిక్ వాహన రంగాలపై కేంద్రీకృతమై ఉంటాయి. విశాఖలో పవర్ ప్లాంట్ విస్తరణ, రాయలసీమలో గ్రీన్ ప్రాజెక్టులు హిందుజా గ్రూప్ ప్రస్తుతం విశాఖపట్నంలో నిర్వహిస్తున్న 1,050 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ సామర్థ్యాన్ని 1,600 మెగావాట్లకు పెంచాలని నిర్ణయించింది. అదనంగా, రాయలసీమ ప్రాంతంలో సౌర, పవనవిద్యుత్ ప్రాజెక్టులనుప్రారంభించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ ప్రాజెక్టులు రాష్ట్ర గ్రీన్ ఎనర్జీ లక్ష్యాలను చేరుకోవడంలో కీలక పాత్ర పోషించనున్నాయి. ఎలక్ట్రిక్ వాహనాల హబ్‌గా ఏపీ రూపకల్పన ఎలక్ట్రిక్ మొబిలిటీ రంగాన్ని ప్రోత్సహించడానికి హిందుజా గ్రూప్, కృష్ణా జిల్లాలోని మల్లవల్లిలో ఎలక్ట్రిక్ బస్సులు మరియు లైట్ కమర్షియల్ వాహనాల తయారీ యూనిట్‌ను స్థాపించనుంది. ఈ యూనిట్ రాష్ట్ర యువతకు వేల సంఖ్యలో ఉద్యోగాలను కల్పించడంతో పాటు, స్థానిక సరఫరా వ్యవస్థను బలోపేతం చేస్తుంది. అదనంగా, రాష్ట్రవ్యాప్తంగా ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్ల నెట్‌వర్క్ ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం, హిందుజా గ్రూప్ కలిసి పనిచేయనున్నాయి. ఫాస్ట్‌ట్రాక్ విండో ద్వారా ప్రాజెక్టుల వేగవంతం పెట్టుబడుల అమలును వేగవంతం చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ విండోను ఏర్పాటుచేయనుంది. దీంతో ప్రాజెక్టులు సమయానికి పూర్తవుతాయని, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కొత్త దశ ప్రారంభమవుతుందని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఏరోస్పేస్, రక్షణ రంగంలో కొత్త అవకాశాలు లండన్ పర్యటనలో భాగంగా చంద్రబాబు నాయుడు(దిలీ) రోల్స్ రాయిస్ గ్రూప్‌చీఫ్ టెక్నాలజీఆఫీసర్ నిక్కీ గ్రేడీస్మిత్‌తో కూడా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ఓర్వకల్‌లో ఏరోస్పేస్ మరియు రక్షణ తయారీ యూనిట్లు, సదుపాయాలు ఏర్పాటుచేసే అవకాశాల పై చర్చలుజరిగాయి. అదేవిధంగా, విశాఖపట్నం, తిరుపతిలో ఏరోస్పేస్ కాంపోనెంట్ తయారీ >>2

# లిక్కర్ స్కామ్ దర్యాప్తులో కీలక పురోగతి



**విజయవాడ, నవంబర్04:** ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో సిట్ దర్యాప్తు కీలకదశకుచేరింది. ముంబై వ్యాపారి అనిల్ చోఖ్రా ఈ స్కామ్‌లో ప్రధాన లింక్‌గాతేలడంతో, ఆయనను 49వ నిందితుడిగా చేర్చారు. సిట్ అధికారులు ముంబైకి వెళ్లి విచారణ జరిపి, డొల్ల కంపెనీల ద్వారా వందల కోట్లనల్లధనాన్ని తెల్లధనంగా మార్చిన ఆధారాలు సేకరించారు. విచారణలో అనిల్ చోఖ్రా మనీ లాండరింగ్ వ్యవహారంపై కొంతవరకు అంగీకరించినట్లు సమాచారం. అనిల్ చోఖ్రాకు మనీ లాండరింగ్ కేసుల్లో పాత నేర చరిత్ర ఉంది. గతంలో ఈడీ అధికారులు కూడా ఆయనను రెండు సార్లు అరెస్టు చేశారు. ఇప్పుడు సిట్ దర్యాప్తులో ఆయన పేరు మరోసారి బయటకు రావడంతో కేసు మళ్లీ సంచలనం సృష్టించింది. ఇప్పటికే ఈ కేసులో 48 మంది నిందితులు ఉండగా, సిట్ తాజా మెమో ద్వారా చోఖ్రాను కూడా చేర్చింది. త్వరలోనే ఆయన అరెస్టు జరిగేఅవకాశం ఉందని సమాచారం. నిందితుల కాల్స్ డేటా రికార్డులు, గూగుల్ టేకౌట్ ఫైల్స్, ల్యాప్‌టాప్ డేటా సిట్ దృష్టికి వచ్చాయని పేర్కొంది. ఆధారాల ద్వారా వారు ఎవరెవరితో మాట్లాడారు, ఎప్పుడు మాట్లాడారు అన్న సమాచారం స్పష్టంగా వెల్లడించబడింది.

# అవి జాతీయ రహదారులు కావు. మృత్యు కోపాలు



**విజయవాడ, నవంబర్04:** చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో చోటుచేసుకున్న తీవ్రమైన రోడ్డు ప్రమాదం(విబీ 163) తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. గత కొన్నేళ్లుగా ఈ రహదారిపై వాహనాల రాకపోకలు గణనీయంగా పెరిగినప్పటికీ, రహదారి విస్తరణ చేపట్టకపోవడం వల్ల ఇలాంటి ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయి. అప్పా జంక్షన్ నుంచి తాండూరు వరకు సుమారు 69 కిలోమీటర్ల దూరంలో దాదాపు 50 ప్రమాదకర మలుపులు ఉన్నాయి. మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్, చిన్నషాపూర్, కనకమామిడి, కేతిరెడ్డిపల్లి, చేవెళ్లమండలంలోనిముడిమ్యాల్, కందవాడ, మల్కాపూర్, దామరగిద్ద, మీర్జాగూడ, ఆలూరు, అంతారం ప్రాంతాల్లోని మలుపులు అత్యంత ప్రమాదకరంగా గుర్తించబడ్డాయి. అప్పా–మన్నెగూడ మధ్య భాగంలో ఎక్కువ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. వారానికి ఐదు వరకు రోడ్డు ప్రమాదాలు నమోదవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఈ రహదారి నిజాంకాలం నాటి చారిత్రాత్మక మార్గం. ఆ సమయంలో నవాబులు బీజాపూర్ చేరేందుకు ఈ రహదారినే ఉపయోగించేవారు. ప్రస్తుతం ఇది హైదరాబాద్ నుంచి కర్ణాటకలోని కలబురగి, బీజాపూర్‌లతోపాటు వికారాబాద్ జిల్లాకు వెళ్లేందుకు కీలక రహదారి. అలాగే పర్యాటక ప్రదేశమైన అనంతగిరి కొండలకు వెళ్లే ప్రధాన మార్గం కూడా ఇదే. ఈ మార్గాన్ని పరిసర గ్రామాల ప్రజలు ఉద్యోగాలు, వ్యాపారాలు, వ్యవసాయ అవసరాల కోసం విస్తృతంగా వినియోగిస్తున్నారు. జాతీయ రహదారి విస్తరణకు గడ్కరీ శంకుస్థాపన ఆలస్యానికి కారణాలు ఇన్నాళ్లుగా రహదారి పై (163) బీటీ పూతవేయడం మాత్రమే జరుగుతుండగా, ట్రాఫిక్ పెరుగుదలకు అనుగుణంగా విస్తరణ చేపట్టలేదు. 2018లో కేంద్ర ప్రభుత్వం ఈ మార్గాన్ని జాతీయ రహదారి 163గా ప్రకటించింది. రూ.785 కోట్లతో అప్పా జంక్షన్ నుంచి వికారాబాద్ జిల్లా మన్నెగూడ వరకు 46.40 కిలోమీటర్ల మేర నాలుగు లైన్లుగా విస్తరించేందుకు 2022లో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ శంకుస్థాపన చేశారు. ప్రభుత్వం ఇందుకోసం 145.42 హెక్టార్ల భూమిని సేకరించింది. అయితే విస్తరణ పనులకు ప్రారంభం నుంచే ఆటంకాలు ఎదురయ్యాయి. ఈ మార్గంలో పలువురు ప్రముఖుల స్థలాలు, ఫాంహౌస్‌లు ఉండటంతో భూముల స్వాధీనం ఆలస్యం అయింది. మరోవైపు, ఈ రహదారి పక్కన 900కు పైగా మర్రి చెట్లు ఉండటంతో వాటిని నరికివేయడంపై పర్యావరణ సంస్థ సేవ్ బనియన్స్ ఎన్జీటీలో పిటిషన్ వేసింది. కోర్టు స్టే విధించడంతో పనులు నిలిచిపోయాయి. అయితే చెట్లను రీలొకేట్ చేస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో ఎన్జీటీ ఇటీవల స్టే ఎత్తివేసింది. దీంతో విస్తరణ పనులకు మార్గం సుగమమైంది. 2021 నుంచి ఇప్పటివరకు హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారిపై 720ప్రమాదాలు చోటుచేసుకుని, 211 మంది ప్రాణాలు కోల్పోయారు. అలాగే 737 మంది గాయపడ్డారు. రహదారి మధ్యలో డివైడర్లు లేకపోవడం, వెడల్పు తక్కువగా ఉండటం వంటి కారణాలతో ప్రమాదాలు వరుసగా జరుగుతున్నాయి. స్థానికులు రహదారి విస్తరణను వేగవంతం చేయాలని, ప్రాణనష్టాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఆన్‌లైన్ గేమ్స్ బారిన పడి కానిస్టేబుల్ ఆత్మహత్య



**కల్హేర్, నవంబర్04:** సంగారెడ్డిజిల్లాలో చోటుచేసుకున్న విషాద ఘటన స్థానికులను కలచివేసింది. యువ కానిస్టేబుల్ జీవితం ఆన్‌లైన్‌గేమ్స్ వ్యసనానికి బలైపోయింది. ఆ గేమ్స్ మోజు చివరికి అతని ప్రాణాలను తీసింది. అప్పుల ఊబిలో చిక్కుకుని మానసికంగా కుంగి పోయిన యువకుడు ఆత్మహత్యకు పాల్పడడం చుట్టుపక్కల వారిని దిగ్భ్రాంతికి గురి చేసింది. వివరాల్లోకి వెళ్తే. సంగారెడ్డి పట్టణ శివారులోని మహబూబ్‌సాగర్ చెరువు కట్టపై తన వద్ద ఉన్న రివాల్వర్‌తో కాల్చుకుని ప్రాణాలు తీసుకున్నాడు. కల్హేర్ మండలానికి చెందిన కొటారి సందీప్ కుమార్ (25) సంగారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. 2024 బ్యాచ్‌కు చెందిన సందీప్ కుమార్ కొంతకాలంగా ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసయ్యాడు. వాటి కోసం బంధువులు, స్నేహితుల వద్ద లక్షల రూపాయలు అప్పు చేశాడు. అప్పులు తీర్చాలంటూ వారి నుంచి తీవ్రఒత్తిడి రావడంతో తట్టు కోలేకపోయాడు. వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి ఈ క్రమంలోనే ఈ దారుణ నిర్ణయం తీసుకున్నాడు. తండ్రి పదిహేనేళ్ల క్రితమే అనారోగ్యంతో మరణించగా, సందీప్‌కు తల్లి, చెల్లి ఉన్నారు. అతడికి ఇంకావివాహంకాలేదు. ఆత్మహత్యకు ముందు సందీప్ వెల్ విషర్స్ పేరుతో ఒక వాట్సాప్ గ్రూప్‌క్రియేట్ చేసి అందులో సూసైడ్‌నోట్ పెట్టడం అందరినీ కలచివేసింది. అమ్మా. చెల్లీ నన్ను క్షమించండి. నేను ఉన్నన్ని రోజులు మీకు నరకం చూపించా. నేను ఇంకా ఉంటే మీరు బాధపడుతూనే ఉంటారు. దయచేసి మా అమ్మను, చెల్లిని ఎవరూ ఏమీ అనకండి" అనిఅందులో ఆవేదన వ్యక్తంచేశాడు. ఈ ఘటనపై పోలీసులు కేసునమోదు చేసిదర్యాప్తు చేస్తున్నారు. అయితే, సందీప్ ఆత్మహత్యకు ఉపయోగించిన రివాల్వర్ ఎక్కడిది అనేది ప్రశ్నార్థకంగా మారింది. పోలీస్ స్టేషన్‌లోని స్టోర్ రూమ్ నుంచి ఎవరికీ తెలియకుండా తీసుకెళ్లాడా? >>2

# కూతురి ప్రేమవివాహం.. ప్రేమికుడి ఇంటికి నిప్పు



**సంగారెడ్డి, నవంబర్04:** ఆధునిక టెక్నాలజీ యుగంలో జీవిస్తున్న మనం ఇంకాకులం, మతం అంటూ జీవిస్తున్నాం. ఒకవైపు గ్లోబలేజేషన్ తో మన పిల్లలు చదువు, ఉద్యోగం పేరుతో విదేశాల్లో స్థిరపడుతున్నారు. అక్కడి వారిని ప్రేమించి పెళ్లి చేసుకుంటున్నారు. కానీ ఇక్కడ జీవిస్తున్న మనం మాత్రం ఇంకా కులం, మతం అంటూ హద్దులు పెట్టుకుంటున్నాం. అందుకే తమ పిల్లల్ని మనం క్షమించలేని స్థితిలో నేరాలకు పాల్పడుతున్నారు. తమ కూతురు లవ్, మ్యారేజ్ చేసుకుందని ఓ తండ్రి ఎవరూ ఊహించని దారుణానికి ఒడిగట్టాడు. కూతురు లవ్ మ్యారేజ్ చేసుకోవడం ఇష్టం లేని కుటుంబ సభ్యులు అబ్బాయి ఫ్యామిలీపై దాడి చేశారు. అంతటితో ఆగకుండా ఇంటికినిప్పుపెట్టారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ప్రేమ పెళ్లి చేసుకోవడం ఇష్టం లేక. సంగారెడ్డి జిల్లా ఎస్ ఐ పాటిల్ క్రాంతికుమార్ తెలిపిన వివరాల ప్రకారం. ఝరాసంగం మండలం కక్కర్ వాడ గ్రామానికి చెందిన గొల్ల విఠల్, కూతురు అదే గ్రామానికి చెందిన బోయిని నగేశ్ ను ప్రేమించింది. దీంతోఆమె నగేష్‌ను పెళ్లిచేసుకోవాలని భావించింది. తన ప్రేమ గురించి >>2

# ప్రియురాలి కోసం భార్యను చంపిన బెంగళూరు వైద్యుడు



**బెంగళూరు, నవంబర్04:** బెంగళూరును షాక్‌కు గురి చేసిన డాక్టర్ కృతికా రెడ్డి మరణం కేసులో కొత్త వివరాలు బయటపడ్డాయి. ఏప్రిల్ 21న కృతికా అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందగా, మొదట ఆమె భర్త డాక్టర్ మహేంద్ర రెడ్డి అనారోగ్యంతో మరణించిందని చెప్పి అందరినీ నమ్మించే ప్రయత్నం చేశాడు. కానీ, వైద్య పరీక్షల్లో ఆమెమత్తు మందు అధికమోతాదు వల్ల చనిపోయినట్లు తేలడంతో కేసుమలుపు తిరిగింది. పోలీసులు దీన్నిహత్యగా భావించి విచారణ ప్రారంభించారు. దాదాపు ఆరునెలల లోతైన దర్యాప్తు అనంతరం, మహేంద్ర రెడ్డే తన భార్యను హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. అక్టోబర్ 15న నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. హత్య వెనుక ప్రేమ వ్యవహారంపోలీసుల దర్యాప్తులో షాకింగ్ అంశాలు వెలుగులోకి వచ్చాయి. భార్య కృతిక అనారోగ్యంతో ఉన్నవేళ, మహేంద్ర ఆమెకు ఇంట్లోనే చికిత్స అందిస్తున్నట్లు నటించాడు. అయితే ఆమెకు అధిక మోతాదులో మత్తుమందు ఇంజెక్ట్ చేయడంతో ఆమెఅక్కడి కక్కడే మృతిచెందింది. తర్వాత, తన ప్రియురాలికి నీ కోసం నా భార్యను చంపేశాను"అంటూ సందేశం పంపించాడు. సాధారణ మెసేజింగ్ యాప్‌లు కాకుండా, ట్రేస్ చేయడం కష్టమయ్యే డిజిటల్ పేమెంట్ యాప్ ద్వారా ఆ సందేశం పంపినటు >>2

# అయ్యో! భారీగా వీసాల దరఖాస్తులను తిరస్కరిస్తున్న కెనడా




**కెనడా, నవంబర్04:** అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రెండవసారి ప్రమాణం చేసిన తర్వాత అక్రమ వలసవాదులపై కఠిన నిర్ణయాలను తీసుకుంటున్నారు. అంతేకాక విదేశీలను భారీగా తగ్గించుకునేందుకు వీసాలో పలు కఠిన నిబంధనలను అమలు చేస్తున్నారు. దీంతో ఈ ఏడాది అమెరికాకు భారతీయుల సంఖ్య భారీగా తగ్గింది. దీంతో ఆమధ్య కాలంలో కెనడా ప్రతిభగల వారికి తమ దేశం స్వాగతం పలుకుతున్నని ప్రకటించింది. దీంతో భారతీయులు అమెరికాను వదిలిపెట్టి కెనడాలో ఉన్నత చదువుల కోసం, ఉద్యోగం కోసం వీసాలను దరఖాస్తు చేస్తున్నారు. గట్టి షాకిచ్చిన కెనడా అయితే భారతీయ విద్యార్థులకు కెనడా ప్రభుత్వం గట్టి షాక్ ఇచ్చింది. ఇండియన్ దరఖాస్తులను పెద్ద ఎత్తున తిరస్కరిస్తోంది. ఈ ఏడాది ఆగస్టు నెలలో భారతీయ విద్యార్థులు చేసుకున్న స్టడీ పర్మిట్ దరఖాస్తులలో ఏకండా 74శాతంతిరస్కరణకు గురైనట్లు ప్రభుత్వ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. కెనడా ప్రభుత్వం వరుసగా రెండో ఏడాది అంతర్జాతీయ విద్యార్థుల వీసాల జారీపై పరిమితులు విధించింది. దేశంలోకి వచ్చే తాత్కాలిక వలసదారుల సంఖ్యను తగ్గించడం, స్టూడెంట్ వీసాలకు సంబంధించి జరుగుతున్న మోసాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ కఠిన నిబంధనలను అమలు చేస్తోంది. ఈ కొత్త నిబంధనల ప్రభావం భారత్ నుంచి వచ్చే దరఖాస్తుదారులపై తీవ్రంగా పడింది. ఆగస్టు 2023లో20,900గా ఉన్నభారతీయ విద్యార్థుల దరఖాస్తుల సంఖ్య 2025ఆగస్టు నాటికి కేవలం4,515కు పడిపోయింది. నకిలీఅడ్మిషన్ లెటర్లతో కెనడా అప్రమత్తంవీసాల తిరస్కరణ వెనుక ప్రధాన >>2



# నన్ను గెలిపించండి .. రూ 30వేలు అందుకోండి

**బీహార్, నవంబర్04:** బీహార్‌లో ఎన్నికల వేడి చెలరేగుతున్న వేళ, ఆర్జేడీనాయకుడు మరియు మహాకూటమి ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వి యాదవ్ మహిళల కోసం భారీ హామీ ఇచ్చారు. తమ కూటమి అధికారంలోకి వస్తే, రాష్ట్రంలోని ప్రతి మహిళకు సంవత్సరానికి రూ.30,000 ఆర్థిక సాయం అందిస్తామని ఆయన ప్రకటించారు. ఈ మొత్తాన్ని వచ్చే ఏడాది జనవరి 14న మకర సంక్రాంతి సందర్భంగా ఒకే విడతలో వారి ఖాతాల్లో జమ చేస్తామని వివరించారు. తేజస్వి ఈ హామీని మంగళవారం పాట్నాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. అధికార ఎన్డీయే ప్రభుత్వం ఇటీవల "ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన్ల కింద మహిళలకు రూ.10,000 అందించిన నేపథ్యంలో, తేజస్వి యాదవ్ తమ కొత్త పథకం. మాయ్ బహిన్ మాన్ యోజన్ల..ను ప్రకటించారు. మా పర్యటనల్లో అనేక మహిళలను కలిశాను. వారు ఆర్థిక స్వతంత్రత కోసం ఎదురుచూస్తున్నారని తెలుసుకున్నాం. అందుకే ఈ పథకం ద్వారా వారిని ఆర్థికంగా బలపరచాలని నిర్ణయించాం, అని తేజస్వి తెలిపారు. ఆయన మాట్లాడుతూ, మహిళలకు నెలనెలా కాకుండా ఒకేసారి మొత్తం మొత్తాన్ని సహాయం అందుతుంది" అని స్పష్టం చేశారు.

## ఆంధ్రకు మరోసారి వర్షాల ముప్పు

>> ఎల్లుండి:అనేక చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉరుములు,మెరుపులు సంభవించవచ్చు. రాయలసీమ ప్రాంతంలోవాతావరణంఈరోజు:తేలికపాటి వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల సంభవించే అవకాశం ఉంది. రేపు:కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు పడవచ్చు. మెరుపులు సంభవించే అవకాశం ఉంది. ఎల్లుండి:అనేక చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. ఉరుములు,మెరుపులు కనిపించవచ్చు. వాతావరణ శాఖ సూచనలు వాతావరణ శాఖ ప్రజలకు హెచ్చరికలు జారీ చేస్తూ, మెరుపులు, ఉరుముల సమయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించింది. పొలాల్లో లేదా ఎత్తైన ప్రదేశాల్లో ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

## ఆన్‌లైన్ గేమ్స్ బారిన పడి కానిస్టేబుల్ ఆత్మహత్య

>> లేక విధి నిర్వహణలో భాగంగా ఉన్నతాధికారులు ఇచ్చిందా? అనే కోణంలో సీఐ రమేష్ నేతృత్వంలో విచారణ కొనసాగుతోంది. చట్టాన్ని రక్షించాల్సిన ఓ యువ పోలీసు అధికారి ఇలా వ్యసనం బారిన పడి ప్రాణాలు కోల్పోవడం స్థానికంగా విషాదాన్ని నింపింది.

## అయ్యో! భారీగా వీసాల దరఖాస్తులను తిరస్కరిస్తున్న కెనడా

>> వీసా మోసాలను కెనడా ఇమ్మిగ్రేషన్ విభాగం పేర్కొంది. 2023లో దాదాపు 1,550 దరఖాస్తులు నకిలీ అడ్మిషన్ లెటర్లతో వచ్చినట్లు గుర్తించామని,వాటిలో చాలా వరకు భారత్ నుంచే ఉన్నాయని తెలిసింది. గత ఏడాది పటిష్టమైన వెరిఫికేషన్ వ్యవస్థ ద్వారా 14,000కు పైగా నకిలీ లెటర్లను గుర్తించినట్లు వెల్లడించింది. దీంతో పాటు,విద్యార్థులు తమ ఖర్చుల కోసం చూపించాల్సిన ఆర్థిక నిల్వల నిబంధనలను కూడా కఠినతరం చేసినట్లు ఇమ్మిగ్రేషన్ శాఖ ప్రతినిధి వివరించారు. ఈ విషయంపై ఒట్టావాలోని భారత రాయబార కార్యాలయం స్పందించింది. వీసాల జగారీ కెనడా అంతర్గత విషయమైనప్పటికీ,ప్రపంచంలోనే అత్యుత్తమ ప్రతిభావంతులైన విద్యార్థులు భారత్ లో ఉన్నారని,వారి వల్లకెనడా విద్యాసంస్థలుఎంతో ప్రయోజనం పొందాయని పేర్కొంది. కెనడాభారత్ మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తలు కూడా ఈ పిణామాలకు ఒక కారణంగా విశ్లేషకులు భావిస్తున్నారు. కఠిన నిబంధనల వల్ల కెనడాలో చదువుకోవాలనే భారతీయ విద్యార్థుల కల సాకారం కావడం కష్టతరంగా మారుతోంది.

## ప్రియురాలి కోసం భార్యను చంపిన బెంగళూరు వైద్యుడు

>> పోలీసులు తెలిపారు. ఈ విషయాన్ని తాజాగా బయటపెట్టిన పోలీసులు,మహేంద్ర ప్రియురాలిని కూడా విచారించి ఆమె స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసినట్లు తెలిపారు. అయితే ఆమె వివరాలను గోప్యంగా ఉంచారు. ఈ కేసుతో మరోసారి ప్రేమ వ్యవహారం పేరుతో జరిగే హత్యలు,వాటి వెనుక దాగి ఉన్న దారుణాలపై చర్చ మొదలైంది.

## ప్రియురాలి కోసం భార్యను చంపిన బెంగళూరు వైద్యుడు

>> ఇంట్లో చెప్పి, అతడినే పెళ్లాడతానని చెప్పింది. దీనికి విఠల్ అంగీకరించలేదు. ఇంట్లో నుంచి వెళ్లిపోయిన పెళ్లి చేసుకున్న కూతురు ఈ నేపథ్యంలో యువతి ఇంట్లోనుంచి వెళ్లిపోయింది. తన కుటుంబసభ్యుల ఇష్టానికి వ్యతిరేకంగా తను ప్రేమించిన యువకుడిని పెళ్లి చేసుకుంది. ఈ విషయం ఆమె తండ్రి గొల్ల విఠల్ కు తెలియడంతో అతడు ఆగ్రహంతో ఊగిపోయాడు. కుమారుడు పాండుతో కలిసి నగేష్ పై విచక్షణా రహితంగా దాడి చేశారు. అంతటితో ఆగక యువకుడి ఇంటికి నిప్పుపెట్టారు. విషయం గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ సంఘటనపై నగేష్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు తండ్రీకొడుకులపై కేసు పెట్టారు.

## ప్రియురాలి కోసం భార్యను చంపిన బెంగళూరు వైద్యుడు

>> కేంద్రాలు మరియు గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ల స్థాపనపై కూడా చర్చించారు. టెక్నాలజీ, సెమీకండక్టర్ రంగాలపై దృష్టిగ్రూప్ చైర్మన్ శైలేష్ హిరనందాని,సామ్కో హోల్డింగ్ లిమిటెడ్ చైర్మన్ సంపత్ కుమార్ మల్లయ్యతో జరిగిన భేటీలో,సెమీకండక్టర్,ఆధునిక ప్యాకేజింగ్,బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ యూనిట్లలో పెట్టుబడి అవకాశాలను చర్చించారు.

## రూల్ ఆఫ్ లా ఇండెక్స్‌లో దిగజారిన భారత్ ర్యాంకు




**న్యూఢిల్లీ, నవంబర్ 04:**మోదీ పాలనలో దేశం తిరోగమనం చెందుతున్నది. దేశ ప్రగతికి కొలమానంగా నిలిచే పలు అంతర్జాతీయ సూచీల్లో భారత్ ర్యాంకు అంతకంతకూ దిగజారుతున్నది. తాజాగా విడుదలైన వరల్డ్ జస్టిస్ ప్రాజెక్ట్ రూల్ ఆఫ్ లా ఇండెక్స్ 2025లో ఇండియా ర్యాంకు మరింత పతనమైంది. 143 దేశాలకు గానూ గత ఏడాది 79వ స్థానంలో నిలిచిన భారత్. ఈ ఏడాది ఏడు స్థానాలు దిగజారి 86వ ర్యాంకులో నిలిచింది. ప్రభుత్వ అధికారాలపై నియంత్రణలు, అవినీతి రాహిత్యం,ప్రభుత్వ పారదర్శకత,ప్రాథమిక హక్కులు,శాంతి భద్రతలు, చట్టాల అమలు వంటి అంశాలలో ఆయా దేశాలలో సాధించిన ప్రగతి ప్రాతిపదికన చట్టబద్ధ పాలన సూచీ రూపొందుతుంది. మోదీ అధికారం లోకి వచ్చిన తర్వాత రూల్ ఆఫ్ లా ఇండెక్స్‌లో భారత్ ర్యాంకు ఏటికేడు దిగజారుతూ వస్తున్నది. 2015లో ఓవరాల్ ర్యాంకింగ్స్‌లో భారత్ 57వ స్థానంలో ఉండగా,2025కి 86వ ర్యాంకుకు దిగజారింది. ఇక అవినీతిరహిత దేశాల జాబితాలో గత ఏడాది 97వ స్థానంలో ఉండగా,ఈ ఏడాది 99వ స్థానానికి చేరింది. మోదీ పాలనలో దేశంలో ప్రజల ప్రాథమిక హక్కులు ఏ స్థితిలో ఉన్నాయో రుజువు చేసేందుకు ఈ ర్యాంకే నిదర్శనం. 2015లో భారత్ 62వ స్థానంలో ఉండగా, ఈ ఏడాది 103వ స్థానానికి పడిపోయింది. చట్టాల అమలు యంత్రాంగం పనితీరులోనూ శాంతి భద్రతల విషయంలో గత ఏడాది 98వ ర్యాంకులో ఉన్న భారత్ ఈ ఏడాది 105వ స్థానానికి పడిపోవడం క్షీణించిన శాంతి భద్రతల పరిస్థితికి అద్దంపడుతుంది. చట్టాల అమలు యంత్రాంగం పనితీరులో గత ఏడాది 78వ ర్యాంకులో ఉన్న భారత్ ఈ ఏడాది 79వ స్థానానికి పడిపోయి మోదీ ప్రభుత్వ వైఫల్యాలను బహిర్గతం చేసింది.

## అడవి పంది కోసం వెళ్లారు..అంతలోనే.



**చిత్తూరు,నవంబర్ 04:**వారి వృత్తి అడవి పందులను వేటాడి,జీవనాన్ని సాగిస్తారు. అదే వారికి జీవనోపాధి. అలా ఆ వేటలో ఊహించని పరిణామం సంభవించింది. ఇద్దరు వ్యక్తులు పందుల వేటకు వెళ్లి విద్యుత్ తీగలు తగిలి ప్రాణాలను కోల్పోయారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. చిత్తూరు జిల్లాబంగారుపాళ్యం మండలంలో వేటకు వెళ్లిన ఇద్దరు వేటగాళ్లు విద్యుత్ షాక్ కు గురయ్యారు. బండ్లదొడ్డి గ్రామంలో ఈ ఘటన జరిగింది. విద్యుత్ షాక్ కు గురైన ఇద్దరు మృతి చెందగా. ప్రమాదానికి గురైనవారు గోవింద్ స్వామి,కుట్టిగా గుర్తించారు పోలీసులు. పదవి పందుల కోసం విద్యుత్తు తీగలను గుర్తు తెలియని వ్యక్తులు అమర్చారు. అడవి జంతువుల కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు వేటగాళ్ల పాలిట యమపాశాలుగా మారుతున్నాయి. ప్రాణాలు తీసిన విద్యుత్ తీగలు అడవి పందులను వేటాడేందుకు ఉచ్చుగా అమర్చిన విద్యుత్ తీగలు గోవిందస్వామి, కుట్టి అనే ఇద్దరికి తాకాయి. అడవిలో వేటాడేందుకు వెళ్లి విద్యుత్ తీగ తగలడంతో వారిద్దరు అక్కడిక్కడే మరణించారు. ఇద్దరితోపాటు పంది కూడా మృతి చెందారు. ఆవులు మేపేందుకు వెళ్లిన వారు వారిని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం కోసం బంగారుపాళ్యం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దేశవ్యాప్తంగా విద్యా సంస్థల విస్తరణకు మల్లారెడ్డి సన్నాహాలు



**న్యూఢిల్లీ, నవంబర్03:**తెలంగాణ రాజకీయాల్లో,విద్యారంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మల్లారెడ్డి,ఇప్పుడు తన విద్యాసంస్థల సామ్రాజ్యాన్ని దేశవ్యాప్తంగా విస్తరించేందుకు పణాళికలు రూపొందిస్తున్నారు. తెలంగాణలో ఇప్పటికే పలు ఇంజినీరింగ్, మెడికల్ కాలేజీలు,డీమ్డ్ యూనివర్శిటీలు,పాఠశాలలను విజయవంతంగా నడుపుతున్న ఆయన, ఆ మోడల్‌ను ఇతర రాష్ట్రాలకు విస్తరించాలనుకుంటున్నారు. తాజాగా మల్లారెడ్డి కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన,తిరుపతిలో ఒక ఇంజినీరింగ్ కాలేజీని కొనుగోలుచేసినట్లు తెలిపారు. అలాగే విశాఖపట్నంలోనూ ఒక విద్యాసంస్థను స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించారు. తిరుపతిలోకాలేజీకొనుగోలు,రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిందని చెప్పారు. దేశవ్యాప్తంగా యూనివర్సిటీలు,కాలేజీలు స్థాపించడం తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. పేదలకు విద్య, వైద్య సేవలందించడమే లక్ష్యం మల్లారెడ్డి మాట్లాడుతూ,తాను ప్రజాసేవ చేయాలన్న ఉద్దేశంతో విద్యాసంస్థలు,ఆసుపత్రులు నడపాలని సంకల్పించానని చెప్పారు. విద్యా,వైద్య రంగాల ద్వారా పేదలక్ష్య మైన సేవలు అందించడమే తన ప్రధానలక్ష్యమని పేర్కొన్నారు. ఏపీలో తిరుపతి,విశాఖతో ప్రారంభించిన ఈ విస్తరణ త్వరలోనే ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరించనుందని ఆయన వెల్లడించారు. మల్లారెడ్డి బ్రాండ్” దేశవ్యాప్తం వైపు తన ప్రత్యేక శైలితో,పంచ్ డైలాగ్‌లతో ప్రజల్లో విపరీతమైన ప్రజాదరణ పొందిన మల్లారెడ్డి,ఇప్పుడు మల్లారెడ్డి బ్రాండ్”ను దేశవ్యాప్తంగా విస్తరించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. తిరుపతిలో కొనుగోలు చేసిన కొత్త కాలేజీతో పాటు,మూసివేసిన సంస్థలను పునరుద్ధరించి,కొత్తగా మరిన్ని యూనివర్సిటీలు స్థాపించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

## భూటాన్‌లో ప్రపంచ శాంతి ప్రార్థనలు ప్రారంభం



**వాషింగ్టన్, నవంబర్03:**భూటాన్‌లో ప్రపంచ శాంతి ప్రార్థనలు ప్రారంభం అయ్యాయి. నవంబర్ 4వ తేదీ నుంచి 17వ తేదీ వరకు ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న బౌద్ధ నేతలు,బిక్షువులు,శాంతి దూతలు పెద్ద స్థాయిలో ఆధ్యాత్మిక సమ్మేళనంలోపాల్గొంటున్నారు. భూటాన్ రాజధాని థింపూలో ఈ వేడుకలు జరుగుతున్నాయి. బజగురు, కాలచక్ర ప్రార్థనలు నిర్వహించనున్నారు. బౌద్ధమతంలో ఉన్న భిన్నమైన సంప్రదాయాల ఆధ్యాత్మిక గురువులు శాంతిప్రార్థనల ద్వారా ఐక్యత చాటనున్నారు. భూటాన్ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది. 13 రోజుల పాటు వేడుకలు జరగనున్నాయి. ప్రఖ్యాత లామాలు,స్కాలర్స్,బౌద్ధ మతంలోని తీరవాడ,మహాయాణ,వజ్రాయన పద్ధతులను పాటించేవారు ఈ ప్రార్థనలకు హాజరవుతున్నారు. శాంతియుత,సంతోషకరమైన భవిష్యత్తు కోసం కావాల్సిన ప్రేమ,కరుణ గురించి అవగాహన క్రియేట్ చేయనున్నారు. పవిత్రమైన జాబ్జీ దోహిచోగ్ క్రియతో గ్లోబల్ పీస్ ప్రేయర్ ఫెస్టివల్‌ను ప్రారంభించారు. చాలా అరుదైన ఈపూజను అత్యంత వైభవంగా నిర్వహించారు. శరీరాన్ని,వాక్కును, నెగటివ్ మైండ్‌ను శుద్ధి చేసే ఉద్దేశంతో ఈ పూజా కార్యక్రమాన్ని చేపట్టారు. వివిధ బౌద్ధసంప్రదాయాలకు చెందిన గురువులు ఇంగ్లీష్, టిబెట్, దోంగ్కా భాషలు ప్రార్థనలు చేపట్టనున్నారు.

## అమెరికా వద్ద పుష్కలమైన అణ్వాయుధాలు ఉన్నాయి: డోనాల్డ్ ట్రంప్



**న్యూఢిల్లీ, నవంబర్ 01:**అణ్వాయుధ పరీక్షలు చేపట్టేందుకు జారీ చేసిన ఆదేశాలను అమెరికాఅధ్యక్షుడు డోనాల్డ్‌ట్రంప్ మరోసారి సమర్థించుకున్నారు. అమెరికా వద్ద పుష్కలమైన అణ్వాయుధాలు ఉన్నాయని,ఈ ప్రపంచాన్ని 150 సార్లు పేల్చేంతగా ఆయుధాలు ఉన్నట్లు ఆయన అన్నారు. అయితే వాటిని యాక్టివ్ ట్రయల్స్ ద్వారా మెంటేన్ చేయాల్సి ఉందన్నారు. సీబీఎస్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. 30 ఏళ్ల తర్వాత మళ్లీ ఎందుకు అణ్వాయుధ పరీక్షలకు ఆదేశాలు జారీ చేశారని అడిగిన ప్రశ్నకు ట్రంప్ ఈ రకంగా బదులిచ్చారు. ఆ అణ్వాయుధాలు ఎలా పనిచేస్తున్నాయో తెలుసుకోవాలని, ఇతర దేశాల తరహాలో తాము కూడా న్యూక్లియర్ వెపన్స్ పరీక్షిస్తామని,ప్రస్తుతం తాము మాత్రమే టెస్ట్ చేయడం లేదని,పరీక్షలు చేపట్టని దేశాల జాబితాలో తాము ఉండడం తనకు ఇష్టం లేదని ట్రంప్ అన్నారు. అమెరికా చివరిసారి 1992లో అణ్వాయుధాన్ని పరీక్షించింది. ఒకవేళ మళ్లీ పరీక్షలు నిర్వహించాలంటే, వందల మిలియన్ల డాలర్లు ఖర్చు అవుతుందని భావిస్తున్నారు. ట్రంప్ ఇచ్చిన ఆదేశాల్లో నిజమైన న్యూక్లియర్ పరీక్షలు ఉండవని ఎనర్జీ మంత్రి క్రిస్ రైట్ క్లారిటీ ఇచ్చారు. వాటిని నాన్ క్రిటికల్ పరీక్షలుగా పిలుస్తున్నట్లు చెప్పారు. రష్యా, చైనా దేశాలు సీక్రెట్‌గా అణు పరీక్షలు చేపడుతున్నట్లు ఇటీవల ఆరోపించిన విషయం తెలిసిందే. కానీ ఆ రెండు దేశాలు తమ చివరి అణు పరీక్షలను 1990 దశకంలోనే నిర్వహించినట్లు తెలుస్తోంది. ఇటీవల నిర్వహించిన బురవెస్నిక్ క్రూయిజ్ క్షిపణి, పోసిడాన్ టార్పిడో పరీక్షల్లో అణ్వాయుధం వాడలేదని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్ర పీస్కోవ్ తెలిపారు. ఒకవేళ ఇతర దేశాలు అణు పరీక్షలు నిర్వహిస్తే దాని ఆధారంగా తాము చేపడుతామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పేర్కొన్నారు.

## నేపాల్ లో ఏం జరిగిందో తెలుసుగా? పోర్న్ బాన్ పై సుప్రీమ్ కోర్ట్



**కరూర్,నవంబర్03:**ఇంటర్నెట్‌లో విపరీతంగా పెరుగుతున్న అశ్లీల కంటెంట్‌పై నిషేధం విధించాలంటూ సుప్రీంకోర్టులో ఒక కీలక పిటిషన్ దాఖలైంది. ఈకంటెంట్ వల్ల చిన్నపిల్లల మనస్తత్వం దెబ్బతింటుందని,సమాజంపై దీని ప్రభావం తీవ్రంగా ఉంటుందని పిటిషనర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పిటిషన్‌పై సీజేఐజస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని డివిజనల్ బెంచ్ విచారణ జరిపింది. విచారణ సందర్భంగా కోర్టు నేపాల్‌లో జరిగిన నిరసనలను ప్రస్తావిస్తూ,అక్కడ ఇంటర్నెట్ సైట్లపై నిషేధం విధించడం వల్ల ఏ పరిస్థితులుఏర్పడ్డాయోచూశాంకదా?అనివ్యాఖ్యానించింది. అనంతరం,కేసు విచారణను నాలుగు వారాలపాటు వాయిదా వేసింది. సీజేఐ జస్టిస్ గవాయ్ ఈ నెల 23న పదవీ విరమణ చేయనున్నందున, ఈ పిటిషన్‌పై ఆయన పూర్తివిచారణ చేపట్టక పోవచ్చని న్యాయవర్గాలు అభిప్రాయ పడుతున్నాయి. పిటిషనర్ వాదనలు:డిజిటలైజేషన్ కారణంగా దేశవ్యాప్తంగా ఇంటర్నెట్ వాడకం విపరీతంగా పెరిగిందని, చిన్నారుల నుంచి పెద్దల దాకా అందరూ మొబైల్, ట్యాబ్లెట్, ల్యాప్‌టాప్‌ల ద్వారా ఆన్‌లైన్ కంటెంట్‌కి సులభంగా పెరిగిందని పిటిషనర్ తెలిపారు. ముఖ్యంగా కోవిడ్ తర్వాత పిల్లల్లో మొబైల్ వాడకం అధికమైందని,దీని ఫలితంగా అశ్లీలకంటెంట్ సులభంగా అందుబాటులోకి వస్తోందని చెప్పారు. ఇంటర్నెట్‌లో అశ్లీల వీడియోలు, క్లిప్పులు విచ్చలవిడిగా ఉండటంతో పిల్లల మనసులు కలుషితమవుతున్నాయని,ఇది భవిష్యత్తులో పెద్ద సామాజిక సమస్యగా మారే అవకాశం ఉందని పిటిషనర్ హెచ్చరించారు. ప్రభుత్వంపై ప్రశ్నలు:దేశంలో 20 కోట్లకు పైగా అశ్లీల వీడియోలు, క్లిప్పులు ఆన్‌లైన్‌లో అమ్మకానికి ఉన్నాయని, ఈ సైట్లను కేంద్రం ఎందుకు నియంత్రించడం లేదని పిటిషనర్ ప్రశ్నించారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీచట్టంలోని సెక్షన్ 69 ప్రకారం ఇలాంటి సైట్లను నిషేధించవచ్చని, కానీ ప్రభుత్వం ఈ దిశగా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. దేశవ్యాప్తంగా అశ్లీల కంటెంట్ నియంత్రణకు సంబంధించిన సమగ్ర జాతీయ విధానం తీసుకురావాలని,ఇందుకోసం కేంద్రాన్ని ఆదేశించాలంటూ కోర్టును అభ్యర్థించారు.

## నల్లగొండ , కరీంనగర్ , సత్య సాయి లో బస్సులు ఢీ



**కరీంనగర్, నవంబర్04:**చేవెళ్ల రోడ్డు ప్రమాదం మరవకముందే మంగళవారం తెల్లవారుజామున తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వరుసగా బస్సు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. నల్గొండ,కరీంనగర్,సత్యసాయి జిల్లాల్లో జరిగిన ఈ ఘటనల్లో పలువురు గాయపడగా, ఒక మహిళ దుర్మరణం చెందింది. గత కొన్నేళ్లుగా ఈ రహదారిపై వాహనాల రాకపోకలు గణనీయంగా పెరిగినప్పటికీ,రహదారి విస్తరణ చేపట్టకపోవడం వల్ల ఇలాంటి ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయి. అప్పా జంక్షన్ నుంచి తాండూరు వరకు సుమారు 69 కిలోమీటర్ల దూరంలో దాదాపు 50 ప్రమాదకర మలుపులు ఉన్నాయి. నల్గొండ ప్రమాదంనల్గొండ జిల్లా వేములపల్లి మండలం బుగ్గబావిగూడెం సమీపంలోని అద్దంకి-నార్కట్‌పల్లి హైవేపై ప్రమాదం జరిగింది. కావలి నుంచి హైదరాబాద్‌కి వస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు వెనుక నుంచి ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. ఢీకొట్టిన వేగానికి ట్రాక్టర్ రోడ్డుపై బోల్తా పడింది. ఈ ఘటనలో ట్రాక్టర్‌లో ఉన్న నలుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బస్సులో ఉన్న 45 మంది ప్రయాణికులు తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. సత్యసాయి జిల్లా ప్రమాదం ఆంధ్రప్రదేశ్‌లోని సత్యసాయి జిల్లా చెన్నేకొత్తపల్లి మండలం దామాజిపల్లి జాతీయ రహదారి-44పై మరో ప్రమాదం జరిగింది. బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు వస్తున్న జబ్బర్ ట్రావెల్స్ బస్సు ఐషర్ వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో సురక్ష (32) అనే మహిళ మృతి చెందగా, ఆమె భర్త వినీత్ మరియు కుమార్తె నిధి(3) గాయపడ్డారు. మొత్తం తొమ్మిది మంది ప్రయాణికులుగాయపడి చెన్నేకొత్తపల్లి,అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కరీంనగర్ ప్రమాదంకరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామ శివారులో రాజీవ్ రహదారిపై ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. హైదరాబాద్ నుంచి కరీంనగర్ వైపు వస్తున్న మెట్‌పల్లి డిపోకు చెందిన బస్సు,ధాన్యం లోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలోట్రాక్టర్ డ్రైవర్‌తో పాటుబస్సులోఉన్న 15 మంది ప్రయాణికులు గాయపడ్డారు. ఎల్ఎండీ పోలీసులు, స్థానికులతో కలిసి గాయపడిన వారిని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ నిద్రమత్తులో ఉండటం వల్లే ప్రమాదం జరిగిందని ప్రాథమిక సమాచారం. ఈ ఘటనతో రహదారిపై వాహనాల రాకపోకలు గంటలపాటు నిలిచిపోయాయి.

## అజారుద్దీన్ కు రెండు శాఖలను కేటాయించిన రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, నవంబర్04:**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన మంత్రివర్గ శాఖల కేటాయింపు తెలంగాణ మంత్రివర్గంలో కొత్తగా చేరినమాజీ భారతీయ క్రికెట్ తారు అజారుద్దీన్‌కు రెండు శాఖల బాధ్యతలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్పగించారు. ప్రభుత్వం ఈ విషయంలో అధికారిక ఉత్తర్వులను జారీచేసింది. అజారుద్దీన్ కు లభించిన రెండు శాఖలు క్రికెట్ మైదానంలో దేశం అంతటాగొప్ప పేరుతెచ్చుకున్న అజారుద్దీన్ ,రాజకీయ రంగంలోకి ప్రవేశించిన తర్వాత పార్లమెంటు సభ్యుడిగా కూడా పనిచేశారు. ఇప్పుడు వారికి తెలంగాణలో మంత్రిగా మొదటి బాధ్యతలుగా మైనార్టీ సంక్షేమ శాఖ మరియు పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖ లభించాయి. మైనార్టీ సంక్షేమ శాఖ కేటాయింపు రాజకీయంగా చాలా ముఖ్యమైనదిగా పరిగణించబడుతోంది. పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖ ద్వారా ప్రభుత్వ రంగ సంస్థల పర్యవేక్షణ బాధ్యత కూడా ఆయనపై నిర్వహించబడుతుంది.

## న్యూయార్క్ మేయర్ ఎన్నికలు.. జోహ్రాన్ మామ్దానీ వైపే అందరి చూపులు

**వాషింగ్టన్, నవంబర్04:**అమెరికాలో ఎన్నికలు జరగనున్నాయి. రేపు మంగళవారం న్యూయార్క్ మేయర్,ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో అభ్యర్థిగా జొహ్రాన్ మద్దని పోటీలో ఉన్నారు. ఇంతకీ ఈయన ఎవరు?జొహ్రాన్ తల్లిదండ్రుల మూలాలు భారత్ లో ఉన్నాయి. ఈయన తల్లి మీరానాయర్,సినిమాడైరక్టర్. తండ్రిమహమూద్. ఈయన పుట్టింది బొంబాయిలోనే అయినా పెరిగింది మాత్రం ఉగాండాలో. పలు వాగ్దానాలు చేస్తున్న జొహ్రాన్ తాను గెలిస్తే ఇంటి అద్దెలను తగ్గిస్తానని,పిల్లల సంరక్షణను,మెట్రో బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తానని వాగ్దానం చేస్తున్నారు. అంతేకాక నగరంలో ప్రభుత్వమే నిర్వహించే కూరగాయల దుకాణాలని ఏర్పాటు చేస్తానని వాగ్దానం చేశాడు. ఇజ్రాయెల్ వెలుపల అత్యధికంగా యూదులు నివసించేదిన్యూయార్క్ లోనే. పాలస్తీనాకు బహిరంగంగా మద్దతు ఇవ్వడమే కాక. ఇజ్రాయెల్ పై తన కోపాన్ని కూడా ప్రదర్శించారు. యువతకు బాగా నచ్చిన జొహ్రాన్ ప్రత్యేకంగా జొహ్రాన్ అక్కడి యువతరానికి బాగా నచ్చారు. అతను ముస్లిం అనీ,జీహాది అని,అతను గెలిస్తే యూదులకు భద్రత ఉండదనీ ప్రత్యర్థులు ఎంతలా ప్రచారం చేసినా. మత,జాతి తారతమ్యాలు లేకుండా యువత అతనికి మద్దతుగా పోటెత్తింది. అతనికి మద్దతుగా వేలమంది వాలంటీర్లు న్యూయార్క్ వీధుల్లో ప్రచారం చేస్తున్నారు. ట్రంప్ ను నేరుగా ఢీకొనే నాయకుడిగా జొహ్రాన్ ని చూస్తున్నారు.



## టెక్నికల్ అసిస్టెంట్ పోస్టులకు నోటిఫికేషన్




**హైదరాబాద్,నవంబర్04:**సముద్ర విజ్ఞాన పరిశోధనలో ప్రముఖ సంస్థ అయిన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓషినోగ్రఫీ 24 టెక్నికల్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.ఆసక్తి గల అభ్యర్థులు 2025 డిసెంబర్ 2లోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. అర్హతలు అర్హత గల విభాగాలు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఐటీఐ,డిప్లొమా, లేదా బీఎస్సీ లో ఉత్తీర్ణతసాధించిఉండాలి.బీఎస్సీ విభాగాల్లో ఆర్కియాలజీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్,జియాలజీ, కంప్యూటర్ సైన్స్,ఉన్నవారు అర్హులు.వయోపరిమితి ఫీజు వివరాలుదరఖాస్తు దారుల గరిష్ఠ వయసు 28 సంవత్సరాలు మించకూడదు.సాధారణ అభ్యర్థులు: 500 దరఖాస్తు ఫీజు మహిళలు, అభ్యర్థులకు ఫీజు లేదు ఎంపిక ప్రక్రియ అభ్యర్థుల ఎంపిక రాత పరీక్ష లేదా ట్రేడ్‌టెస్ట్ ఆధారంగా జరుగుతుంది. ఎంపికైన వారికి సెంట్రల్ గవర్నమెంట్ పే స్కేల్‌లో వేతనం అందజేయబడుతుంది. ఆసక్తి గల అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.అవసరమైన పత్రాలను అప్‌లోడ్ చేసి, చెల్లింపు పూర్తి చేయాలి.ముఖ్యమైన తేదీలు దరఖాస్తు ప్రారంభం: ఇప్పటికే ప్రారంభం దరఖాస్తు చివరి తేదీ: డిసెంబర్ 2,2025.

## కొత్త పార్టీపై ఎమ్మెల్సీ కవిత ఏమన్నారంటే



**హైదరాబాద్,నవంబర్04:**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కొత్త పార్టీ ఏర్పాటు చేస్తున్నారనే ప్రచారాన్ని ఖండించారు.మార్చి లేదా ఏప్రిల్‌లో కొత్త రాజకీయ పార్టీ స్థాపనకు సిద్ధమవుతున్నారని వచ్చిన వార్తలను తప్పుడు ప్రచారమని పేర్కొన్నారు.ప్రస్తుతం తాను చేపట్టిన జాగృతి జనం బాట కార్యక్రమం ఏప్రిల్ 13న ముగుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమం రాజకీయ ప్రయోజనాల కోసం కాదని,ప్రజల సమస్యలను తెలుసుకోవడం,జాగృతిని బలోపేతం చేయడం ప్రధాన ఉద్దేశమని ఆమె స్పష్టం చేశారు.ఆమె మాట్లాడుతూ,ఈ నాలుగు నెలలు ప్రజల మధ్యలోనే ఉండి,వారి సమస్యలను దగ్గరగా తెలుసుకుంటాను.కొత్త,పాత కార్యకర్తలు అందరూకలిసి పనిచేస్తున్నారు అనివివరించారు. పత్తి రైతుల సమస్యలపై ప్రభుత్వాల నిర్లక్ష్యం ఆదిలాబాద్‌లో మీడియాతో మాట్లాడిన కవిత, పత్తి రైతులు తీవ్ర కష్టాల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్,బీజేపీ,బీఆర్ఎస్ మూడు పార్టీలు కూడా రైతు సమస్యల పట్ల పూర్తిగా నిర్లక్ష్యం చూపుతున్నాయని విమర్శించారు.ఇటీవల మొంథా తుపాను కారణంగా పత్తిలో తేమ శాతం పెరిగి రైతులు నష్టపోతున్నారని,కేంద్రం దీనిపై సానుకూల చర్యలు తీసుకోవాలని కోరారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రాంతాల్లో ఉన్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని,పత్తిలో తేమ శాతాన్ని 20-25 శాతం వరకు అనుమతించాలని కవిత కేంద్ర మంత్రిని కోరనున్నట్లు వెల్లడించారు. విద్యార్థుల సమస్యల పై జాగృతి మద్దతు ఫీజురీయింబర్స్‌మెంట్ పథకం నిర్వీర్యం అవుతున్నదని ఆమె విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో పేద విద్యార్థులు చదువును కొనసాగించలేకపోతున్నారని పేర్కొన్నారు. ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు ఫీజు సమస్యలపై చేపట్టిన బంద్‌కు తెలంగాణ జాగృతి మద్దతు తెలుపుతున్నదని ఆమె తెలిపారు.రాహుల్ గాంధీ వరంగల్‌లో ప్రకటించిన రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలు ఒక్కటీఅమలుకాలేదనిఆమెవిమర్శించారు.జూబ్లీ హిల్స్‌లో రైతులు ఉంటేనే ప్రభుత్వానికి మన కష్టాలు కనబడేవి అంటూఆమెవ్యాఖ్యానించారు.

## ప్రమాదం కారణాలు తెలియదు. మా పార్టీ స్క్రిప్టే చదివాను

**కర్నూలు,నవంబర్04:**కర్నూలు బస్సు ప్రమాదానికి సంబంధించి వైసీపీ నాయకురాలు ఆరే శ్యామల పోలీసుల విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా,ఆమె పార్టీ నుండి ఇచ్చిన స్క్రిప్ట్ మాత్రమే చదివినట్లు,ప్రమాదానికిసంబంధించిన అసలు వివరాలు తనకు తెలియని విషయం పోలీసులకు తెలిపారు.గత నెల 30న జరిగిన బస్సు ప్రమాదంపై అవాస్తవ ప్రచారం చేస్తున్నారన్న ఆరోపణలతో 27 మందిపై కేసులు నమోదు చేశారు. ఈ కేసులో భాగంగా, శ్యామలతో పాటు కారుమూరి వెంకటరెడ్డి,టి. నాగార్జునరెడ్డి తదితరులను కర్నూలు డీఎస్పీ బాబుప్రసాద్ నేతృత్వంలోని బృందం విచారించింది.డీఎస్పీ కార్యాలయం వద్ద హడావుడి, ట్రాఫిక్ అంతరాయం దాదాపు గంట పాదరగా సాగిన విచారణలో,డ్రైవర్ మరియు అతని స్నేహితుడు మద్యం సేవించారని ఆమె చెప్పడానికి ఆధారాలు ఏమిటో పోలీసులు అడిగారు.దీనిపై ఆమెసమాధానం చెప్పలేకపోయారు,మరియు పార్టీ ఆదేశాల ప్రకారం మాత్రమే వ్యాఖ్యలు చేశానని వెల్లడించారు.వైకాపా కార్యకర్తలు తరలివచ్చి హడావుడి సృష్టించారు, కొంతకాలం ట్రాఫిక్ అవరోధాలయింది.

# భారత మహిళా క్రికెటర్లపై బ్రాండ్‌ల దృష్టి - ఒప్పందాల కోసం పోటీ




**న్యూఢిల్లీ,నవంబర్04:**భారత మహిళా క్రికెట్ జట్టుకు చారిత్రాత్మక విజయంతో కొత్త దశ ప్రారంభమైంది. దక్షిణాఫ్రికాపై విశ్వవిజేతగా నిలిచిన తర్వాత,టీమిండియా మహిళా క్రికెటర్ల బ్రాండ్ విలువ ఆకాశాన్ని తాకింది.అనేక కంపెనీలు ఒప్పందాల కోసం క్యూ కడుతుండగా,ఆటగాళ్ల ఎండార్స్‌మెంట్ ఫీజులు 25 నుంచి 100 శాతం వరకు పెరిగాయి.జెమీమా రోడ్రిగ్స్,స్మృతి మంధాన,హర్మన్‌ప్రీత్ కౌర్,షఫాలీ వర్మ వంటి ఆటగాళ్లకు సోషల్ మీడియాలో ఫాలోవర్ల సంఖ్య మూడు రెట్లు పెరిగింది.బ్రాండ్‌లు కొత్త ఒప్పందాలకే కాకుండా పాత ఒప్పందాలను పునరుద్ధరించేందుకు కూడా ముందుకొస్తున్నాయి.ప్రత్యేకంగా సెమీఫైనల్‌లో అద్భుత ప్రదర్శనతో నిలిచిన జెమీమా రోడ్రిగ్స్ బ్రాండ్ విలువ 100 శాతం పెరిగింది. ఆమె ఒక్కో ఒప్పందానికి రూ.75 లక్షల నుంచి రూ.1.5 కోట్లు వరకు డిమాండ్ చేస్తున్నట్లుసమాచారం.స్మృతిమంధానఇప్పటికేహెచ్‌యూఎల్,నైక్,హ్యుందాయ్, ఎస్‌బీఐ వంటి 16 బ్రాండ్లకు ప్రచారకర్తగా ఉన్నారు.ఆమె ఒక్కో బ్రాండ్ ఒప్పందం ద్వారా రూ.2 కోట్ల వరకు సంపాదిస్తున్నారు.ఈ విజయంతో స్విగ్గీ,పెప్సీ,ప్యూమా వంటి పెద్ద బ్రాండ్లు టీమిండియాకు అభినందనలు తెలుపుతూ సోషల్ మీడియాలో పోస్టులు పంచుకున్నాయి. ఈ విజయం భారత మహిళా క్రికెట్‌కు గౌరవం,గుర్తింపు,కొత్త అవకాశాలను తెచ్చిపెట్టింది.

## జాతీయ అవార్డులు రాజీ పడుతున్నాయి: ప్రకాశ్ రాజ్



**టాలీవుడ్,నవంబర్04:**సీనియర్ నటుడు ప్రకాశ్ రాజ్ మరోసారి తన సంచలనవ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు.ఇటీవల ఆయన జాతీయ చలనచిత్ర అవార్డుల విధానంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అవార్డులు ఇప్పుడు రాజీపడుతున్నాయనీ,కేవలం కొందరికి మాత్రమేఅవార్డులుదక్కుతున్నాయనీ ఆయన ఆరోపించారు.కేరళ ఫిల్మ్ అవార్డుల జ్యూరీ ఛైర్మన్‌గా పనిచేసిన సందర్భంగా మాట్లాడిన ప్రకాశ్ రాజ్,జాతీయ అవార్డుల ప్రక్రియతో పోలిస్తే కేరళఅవార్డుల ఎంపికచాలా పారదర్శకంగా జరిగిందని అభిప్రాయపడ్డారు. జాతీయ అవార్డులు ఇప్పుడు న్యాయం చేయడం లేదు. కొందరికిమాత్రమే అవార్డులుఇస్తున్నారు.మంజుమ్మెల్‌బాయ్స్,భ్రమయుగం వంటి అద్భుతమైన సినిమాలు గుర్తింపు పొందకపోవడం బాధాకరం"అనిఆయనఅన్నారు.అలాగే, మమ్ముట్టి లాంటి గొప్పనటుడికి అవార్డులు అవసరం లేదు ఆయన ప్రతిభే ఆయనకుగౌరవం"అనివ్యాఖ్యానించారు.సినిమా రంగం పిల్లలను కూడా సమాజంలో ముఖ్య భాగంగా చూడాలని,వారికోసం మరిన్ని అర్థవంతమైన చిత్రాలు తీయాలని ఆయన దర్శకులు,రచయితలకు విజ్ఞప్తి చేశారు.

# నా ఫేవరేట్ క్రికెటర్ అతనే: శ్రీచరణి




**న్యూఢిల్లీ,నవంబర్ 04:**టీమిండియా మహిళల క్రికెట్ జట్టులో అద్భుత ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న ఆల్‌రౌండర్ నల్లపురెడ్డి శ్రీచరణి తన ఆరాధ్య క్రికెటర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఆమెలో క్రికెట్‌పై ఉన్న ప్యాషన్‌కి ప్రేరణ ఇచ్చిన వ్యక్తి ఎవరని అడిగినప్పుడు, ఆమె దిగ్గజ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ పేరు ప్రస్తావించింది.యువీ అన్నయ్యే నా ఇన్‌స్పిరేషన్. ఆయన ఆడిన ప్రతి మ్యాచ్ నాకు గుర్తుంది.ముఖ్యంగా 2007లో ఇంగ్లండ్ బౌలర్ స్టువర్ట్ బ్రాడ్ బౌలింగ్‌లో 6 బంతుల్లో 6 సిక్స్‌లు కొట్టిన ఆ క్షణం నా జీవితంలో ఎన్నటికీ మర్చిపోలేనిది"అని శ్రీచరణి తెలిపింది.మహిళల వన్డే ప్రపంచకప్ 2025 గెలిచిన హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని భారత జట్టులో నల్లపు రెడ్డి శ్రీచరణి కీలక సభ్యురాలు.ఈ లెఫ్టార్మ్ స్పిన్నర్ అద్వితీయమైన ప్రదర్శనతో భారత విజయంలో కీలక పాత్ర పోషించింది.9 మ్యాచ్‌ల్లో 4.96 ఎకానమీతో 14 వికెట్లు పడగొట్టింది.అత్యుత్తమ ప్రదర్శన(3/41).దీప్తి శర్మ(19) తర్వాత భారత తరఫున సెకండ్ హయ్యెస్ట్ వికెట్ టేకర్‌గా నిలిచింది.ప్రత్యర్థికి పరుగులివ్వకుండా కట్టడి చేయడం శ్రీచరణి ప్రత్యేకత. ఫైనల్లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ పూర్తిగా శ్రీచరణిపైనే ఆధారపడింది. ఒక ఎండ్‌లో శ్రీ చరణితో కట్టడిగా బౌలింగ్ చేయించి.మరో ఎండ్‌లో వికెట్ల కోసం హర్మన్ ప్రయత్నించింది.ఒత్తిడి లేకుండా సరైన లైన్ అండ్ లెంగ్త్‌లో సౌతాఫ్రికా బ్యాటర్ బోష్‌ను శ్రీ చరణి డకౌట్‌గా పెవిలియన్ చేర్చిన తీరు అద్భుతం.21 ఏళ్ల వయసులోనే ఎలాంటి ఒత్తిడి లేకుండా సరైన లైన్ అండ్ లెంగ్త్‌లో బౌలింగ్ చేసిన శ్రీ చరణి అందర్నీ ఆశ్చర్యపరిచింది.ఈ టోర్నీ ప్రారంభానికి ముందు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో శ్రీ చరణి తన ఆరాధ్య క్రికెటర్ ఎవరో చెప్పింది.యువరాజ్ సింగ్‌తో పాటు స్మృతి మంధాన, హర్మన్‌ప్రీత్ కౌర్,జెమీమా తన ఫేవరేట్ క్రికెటర్లని తెలిపింది.క్రికెట్‌లో యువరాజ్ సింగ్, స్మృతి మంధాన,హర్మన్, జెమీమా అంటే నాకు చాలా ఇష్టం.యువరాజ్ సింగ్ ఆరు బంతుల్లో ఆరు సిక్సులు కొట్టిన వీడియో అయితే ఇప్పటివరకు ఓ లక్ష సార్లు చూడొచ్చు. ఎప్పటికైనా యువరాజ్ సింగ్‌లా సిక్సర్లు కొట్టాలనేది నా కోరిక.

## ఐపీఎల్ 2026లో గుజరాత్ తరఫునే సుందర్



**న్యూఢిల్లీ,నవంబర్ 04:**టీమిండియా ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ చుట్టూ ప్రస్తుతం ఐపీఎల్ ప్రపంచంలో చర్చలు జోరుగా సాగుతున్నాయి.బౌలింగ్‌లో ఆఫ్ స్పిన్‌తో పాటు బ్యాటింగ్‌లోనూ తన ప్రతిభను నిరూపించుకున్న ఈ యువ క్రికెటర్ కోసం పలు ఫ్రాంచైజీలు పోటీపడుతున్నాయి.ముఖ్యంగా చెన్నై సూపర్‌కింగ్స్ తన స్వస్థలం తమిళనాడుకు చెందిన సుందర్‌ను జట్టులోకి తీసుకోవాలనే ఆలోచనతో ముందుకు వచ్చింది.తమ లోకల్ బాయ్" కోసం సీఎస్కే నిర్వహించిన ప్రయత్నాలు క్రికెట్ వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీశాయి.కానీ,వాషింగ్టన్‌ను ఇచ్చేందుకు గుజరాత్ టైటాన్స్ మెంటార్ ఆశిష్ నెహ్రా ససేమిరా అన్నాడని క్రిక్‌బజ్ పేర్కొంది.కొన్ని వారాల క్రితం యూట్యూబ్ ఛానెల్‌లో "సుందర్ చెన్నైకి వస్తున్నాడు" అనే వార్త వెలువడింది. అది పూర్తిగా అబద్ధం కాకపోయినా, ఇప్పుడు ఆ అవకాశాలు పూర్తిగా లేనట్టే అని చెప్పొచ్చు.చెన్నై సూపర్ కింగ్స్ వాషింగ్టన్ సుందర్ పై ఆసక్తి చూపినప్పటికీ,గుజరాత్ టైటాన్స్ హెడ్ కోచ్ ఆశిష్ నెహ్రా ఆ ట్రేడ్‌ను పూర్తిగా తిరస్కరించారని క్రిక్‌బజ్ స్పష్టం చేసింది.గుజరాత్ యాజమాన్యం సుందర్‌ను వదిలే ఉద్దేశం తమకు లేదని చెన్నైకి ముందుగానే తెలిపిందట.ఈ నిర్ణయం సుందర్ ఆస్ట్రేలియాపై హోబార్ట్‌లో చేసిన అద్భుత ఇన్నింగ్స్‌కి ముందే తీసుకున్నదని సమాచారం.ఆ మ్యాచ్‌లో వాషింగ్టన్ బ్యాటింగ్ చూసిన తర్వాతే.వదులుకోవద్దని డిసైడ్ అయ్యి ఉంటారనే అనుమానాలూ కలుగుతున్నాయి.అప్పటి దాకా ఏమైనా అనుమానాలు ఉన్నా సరే.. అలాంటి ఇన్నింగ్స్ సీజన్ మొత్తంలో 34 ఆడినా చాలు కదా అనే భావనకు గుజరాత్ మేనేజ్‌మెంట్ వచ్చి ఉంటుంది. పైగా వాషింగ్టన్ పవర్ ప్లేలో కూడా బౌలింగ్ చేయగలడు.దూకుడుగా ఆడటంతోపాటు వికెట్ ఇవ్వకుండా బ్యాటింగ్ చేయగల సమర్థుడు కావడంతో సుందర్‌ని వదులుకోవడానికి నెహ్రా వెనకడుగు వేసి ఉంటాడు.గుజరాత్ టైటాన్స్ తరఫున అద్భుత ప్రదర్శనలు ఇచ్చిన తర్వాత టీమిండియాలో వాషింగ్టన్ ప్లేస్ కూడా ఫిక్సయింది.అటు బౌలింగ్,ఇటు బ్యాటింగ్‌లో రాణిస్తూ మంచి ఆల్‌రౌండర్‌గా పేరు తెచ్చుకున్నాడు. టీ20లతో పాటు టెస్టు ఫార్మాట్‌లో కూడా టీమిండియా కీలక ఆటగాడిగా మారిపోయాడు. ముఖ్యంగా టెస్టు క్రికెట్‌లో రవీంద్రజడేజాతో పాటు మరోస్పిన్ ఆల్‌రౌండర్‌గా మారిపోయాడు.

# ఆ కడుపు కోత బాధ వర్ణనాతీతం



**రంగారెడ్డి,నవంబర్04:**పూర్తయిన ముగ్గురు అక్కాచెల్లెళ్ల అంత్యక్రియలు రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ గేటు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం ఒక కుటుంబాన్ని శాశ్వత దుఃఖంలో ముంచేసింది.కంకర లోడుతో వెళ్తున్న టిప్పర్ ఒక ఆర్టీసీబస్సును ఢీ కొట్టడంతో,తాండూరు పట్టణానికి చెందిన ఎల్లయ్య గౌడ్ దంపతుల ముగ్గురు కుమార్తెలు ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదం తాండూరు పట్టణం గాంధీనగర్ ప్రాంతంలోనే కాకుండా,మొత్తం రాష్ట్రాన్ని కలచివేసింది.ముగ్గురు బంగారు పాపల అంతిమ ప్రయాణం తనూష,సాయిప్రియ,నందినిల అనే మూడు అక్కాచెల్లెలు ఒకే ప్రమాదంలో మరణించడంతో కుటుంబం,బంధువులు,స్నేహితులు బీభత్సంగా విలపించారు. ఆదివారం సాయంత్రం ముగ్గురి అంత్యక్రియలు ఒకే చోట, కన్నీటి నదుల మధ్య ముగిశాయి. ఒకే గూటి పిల్లలు ఒకేసారి కాటికి చేరడం చూసి ప్రజలు కన్నీళ్లు ఆపుకోలేకపోయారు.మరణించిన పెద్ద కూతురు తనూష ఎంబీఏ చదువుతుండగా, రెండో కుమార్తె సాయిప్రియ కోఠి ఉమెన్స్ కాలేజీలో డిగ్రీ ఫైనల్ ఇయర్, చిన్నది నందిని అదే కాలేజీలో డిగ్రీ ఫస్ట్ ఇయర్ చదువుతోంది.చదువులో ప్రతిభావంతులైన ఈ ముగ్గురు సోదరీమణులు పెద్దవాళ్లై తల్లిదండ్రులకు గర్వకారణం కావాలనుకున్నవారు,ఒక్క క్షణంలోనే కుటుంబానికి చెరగని నష్టం మిగిల్చారు.తల్లిదండ్రుల వేదనకు హద్దుల్లేవు ముగ్గురు కూతుళ్ల మృతదేహాలను చూసి తల్లి అంబిక హృదయం పగిలిపోయింది.నా పిల్లలు తిరిగి రావా?" అంటూ ఆమె విలపించగా, అక్కడ ఉన్న ప్రతి ఒక్కరి కళ్లలో నీరు తెప్పించింది.తండ్రి ఎల్లయ్య గౌడ్ మౌనంగా కన్నీళ్లు కారుస్తూ నిలబడ్డాడు. కూతుళ్లకు పెళ్లిళ్లు జరిపి ఆనందంగా చూడాలని కలగన్న దంపతులకు ఈ సంఘటన భరించలేని ఆవేదనను మిగిల్చింది. గ్రామంలోని బంధువుల పెళ్లికి హాజరైన ముగ్గురు అక్కాచెల్లెలు సెలవులు ముగియడంతో తిరిగి కాలేజీకి బయలుదేరారు.కానీ దురదృష్టవశాత్తు తమ గమ్యానికి చేరకముందే ఆర్టీసీ బస్సు-టిప్పర్ ఢీకొన్న ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందన ఈ విషాద ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు సానుభూతి తెలియజేసి, గాయపడిన వారికి అత్యవసర వైద్యం అందించాలని ఆదేశించారు.రేవంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, సీఎస్ రామకృష్ణా రావు,డీజీపీ శివధర్ రెడ్డి లతో చర్చించి సహాయక చర్యలను వేగవంతం చేయాలని సూచించారు.సెక్రటేరియట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు ప్రమాద స్థితిగతులను పర్యవేక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సెక్రటేరియట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసింది.బాధితుల కుటుంబాలకు సమాచారం అందించేందుకు ప్రత్యేక సిబ్బందిని నియమించారు.



## ఇస్రో ఎల్‌వీఎం3 ఎం5 రాకెట్‌కు బాహుబలి అని పేరు: రాజమౌళి

**ఇస్రో,నవంబర్04:**భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) తాజాగా ప్రయోగించిన అత్యంత భారీ రాకెట్"ఎల్‌వీఎం3ఎం5 కు బాహుబలి అనే పేరు ఇవ్వడంపై దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి ఆనందం వ్యక్తంచేశారు.ఈ పేరు తమ సినిమా బృందానికి దక్కిన గొప్ప గౌరవమని ఆయన పేర్కొన్నారు.సోషల్ మీడియాలో రాజమౌళిపోస్ట్ చేస్తూ,ఇస్రో శాస్త్రవేత్తలకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఇస్రో తాజాగా చేసిన ప్రయోగంలో సీఎంఎస్-03 కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టింది.భారీబరువు,అధిక శక్తి సామర్థ్యం కారణంగా ఆ వాహక నౌకకు శాస్త్రవేత్తలు స్నేహపూర్వకంగా బాహుబలి అనే పేరు పెట్టారు.ఈ విషయంపై రాజమౌళి స్పందిస్తూ,భారత సాంకేతిక ప్రతిభను ప్రతిబింబించే ఇలాంటి క్షణాలు మన అందరికీ గర్వకారణం.రాకెట్‌కు బాహుబలి అని పేరు పెట్టడం మా చిత్ర బృందానికి గౌరవంగా భావిస్తున్నాం.ఇస్రో విజయానికి దేశం మొత్తం గర్వపడుతోంది" అని పేర్కొన్నారు.రాజమౌళి చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ,అభిమానులు మరియు నెటిజన్లు ఆయనపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

## ఇన్‌స్టాగ్రామ్‌లో అభిమానులతో ముచ్చటించిన రష్మిక



**ముంబై,నవంబర్03:**ఇన్‌స్టాగ్రామ్‌లో అభిమానులతో సరదాగా గడిపిన రష్మిక మందన్న ఎప్పుడూ సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే నటి రష్మిక మందన్న,సోమవారం ఇన్‌స్టాగ్రామ్‌లో అభిమానులతో ఓ ప్రత్యేక సెషన్ నిర్వహించారు.ఆస్క్ మీ ఎనీథింగ్ అనే భాగంలో అభిమానులు అడిగిన పలు ప్రశ్నలకు ఆమె సరదాగా,నిజాయితీగా సమాధానమిచ్చారు.ఈ క్రమంలో ఒక అభిమాని అడిగిన ప్రశ్న ఆమె జవాబుతో కలిపి సోషల్ మీడియాలో వైరల్ అయింది.500 ఏళ్ల వాలెంటైన్ ప్రపోజల్‌కు చమత్కార సమాధానం ఓ అభిమాని రష్మికను సరదాగా అడిగాడు రాబోయే 400500 సంవత్సరాల పాటు నా వాలెంటైన్‌గా ఉంటారా?అని.దీనికి రష్మిక నవ్వుతూ స్పందిస్తూ, ఈ జన్మలోనే మరో 100 ఏళ్ల తర్వాత మనం బతికి ఉంటే తప్పకుండా ఉందాం అని చమత్కారంగా సమాధానమిచ్చింది.ఆ సమాధానం ఆమె అభిమానులను నవ్వుల్లో ముంచేసింది.ది గర్ల్‌ఫ్రెండ్ షూటింగ్ గురించి రష్మిక వ్యాఖ్యలు ఈ సెషన్‌లోనే మరో అభిమాని ఆమెను అడిగాడు ది గర్ల్‌ఫ్రెండ్ షూటింగ్ అనుభవం ఎలా ఉంది?అని.దీనికి రష్మిక సీరియస్‌గా స్పందిస్తూ,ఈ సినిమా షూటింగ్ నా జీవితంలో అత్యంత భావోద్వేగంగా గడిచింది. మానసికంగా చాలా అలసిపోయే అనుభవం ఇది.మనం మర్చిపోవాలనుకునే భావోద్వేగాలను మళ్లీ గుర్తు చేసుకోవాల్సి వచ్చింది,అని తెలిపింది.అలాగే ఈ విషయాన్ని దర్శకుడు రాహుల్ రవీంద్రన్ దగ్గర అడిగితే మరింత బాగా చెబుతారు అని కూడా పేర్కొంది.నవంబర్ 7న విడుదల అయ్యే అవకాశం రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్న ది గర్ల్‌ఫ్రెండ్ చిత్రానికి హేషమ్ అబ్దుల్ వాహబ్ సంగీతం అందిస్తున్నారు.ఈ చిత్రం నవంబర్ 7న థియేటర్లలో విడుదల అయ్యే అవకాశం ఉంది.

## నెట్‌ఫ్లిక్స్‌లోకి సిద్ధూ,ప్రదీప్ సినిమాలు




**టాలీవుడ్,నవంబర్04:**దీపావళి సందర్భంగా థియేటర్లలో ప్రేక్షకులను ఆకట్టుకున్న సిద్ధూ జొన్నలగడ్డ నటించిన "తెలుసు కదా",ప్రదీప్ రంగనాథన్ ప్రధాన పాత్రలో వచ్చిన డ్యూడ్" సినిమాలు ఇప్పుడు డిజిటల్ రంగంలోకి అడుగుపెట్టనున్నాయి.సినీ వర్గాల సమాచారం ప్రకారం,తెలుసు కదా" నవంబర్ 7 నుంచి,డ్యూడ్"నవంబర్ 14 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్‌కి వచ్చే అవకాశం ఉంది.ఈ రెండు సినిమాలు థియేటర్లలో మంచి టాక్ తెచ్చుకున్న నేపథ్యంలో,వాటి డిజిటల్ విడుదలపై ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది.రవితేజ"మాస్ జాతర్థ కూడా నెట్‌ఫ్లిక్స్ ఖాతాలోకి ఇటీవల థియేటర్లలో విడుదలైన రవితేజ నటించిన"మాస్ జాతర" సినిమా వీగిగి హక్కులను కూడా నెట్‌ఫ్లిక్స్ దక్కించుకుంది.ఈ సినిమా కూడా ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందన పొందింది. అయితే రవితేజ అభిమానులు ఇప్పుడు దీన్ని డిజిటల్‌గా చూడటానికి ఎదురుచూస్తున్నారు.సినీ వర్గాల అంచనా ప్రకారం, ఈ మూవీ మరో నెల రోజుల్లో నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్‌కు రానుంది.దీంతో,నవంబర్ నెలలో తెలుగు ప్రేక్షకులకు నెట్‌ఫ్లిక్స్ వినోద పండుగగా మారనుంది.వీగిగిలో తెలుగు సినిమాల కొత్త వేవ్ ఇటీవల కాలంలో నెట్‌ఫ్లిక్స్ తెలుగు కంటెంట్‌పై ఎక్కువ దృష్టి పెట్టడం గమనార్హం. సినీ విమర్శకుల అభిప్రాయం ప్రకారం,తెలుసు కదా",డ్యూడ్",మాస్ జాతర" సినిమాలు వేర్వేరు జానర్స్‌లో ఉండడం వల్ల విభిన్న ప్రేక్షక వర్గాలను ఆకర్షించనున్నాయి.సిద్ధూ జొన్నలగడ్డ మరియు ప్రదీప్ రంగనాథన్ వంటి యువనటులు ప్లాట్‌ఫార్మ్‌లలో మరింత గుర్తింపు పొందే అవకాశం ఉందని విశ్లేషకులు అంటున్నారు.

## నష్టాలతో ముగిసిన భారత స్టాక్ మార్కెట్లు




**న్యూఢిల్లీ,నవంబర్ 04:**సెన్సెక్స్: మార్కెట్లకు అమ్మకాల దెబ్బ.519 పాయింట్లు పతనమైన సెన్సెక్స్ భారత స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాలతోముగిశాయి.ట్రేడింగ్ రెండోఅర్ధభాగంలో ఐటీ,మెటల్ రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడి పెరగడంతో సూచీలుపతనమయ్యాయి.ఉదయం లాభాలతో ప్రారంభమైన మార్కెట్లు మధ్యలో కొంత కాలం సానుకూలంగా ఉన్నప్పటికీ, ఆ ఊపు నిలవలేదు.ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 519 పాయింట్లు క్షీణించి 83,459 వద్ద ముగిసింది.నిఫ్టీ కూడా 165 పాయింట్లు నష్టపోయి25,597 వద్ద స్థిరపడింది.ఒక దశలో సెన్సెక్స్ 0.11 శాతం లాభపడినప్పటికీ,చివరికి నష్టాల్లోకి జారుకుంది.బెంచ్‌మార్క్ సూచీలతో పాటు మధ్యస్థ మరియు చిన్న స్థాయి కంపెనీల షేర్లూ బలహీనంగా ముగిశాయి.నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 0.42 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 0.82 శాతం నష్టపోయాయి.రంగాలవారీగా చూస్తే,నిఫ్టీ కన్స్యూమర్ డ్యూరబుల్స్ మాత్రమే లాభాల్లో నిలిచింది.మెటల్ సూచీ 1.44 శాతం,ఆటో రంగం 0.86 శాతం,ఐటీ రంగం 0.06 శాతం నష్టపోయాయి.సెన్సెక్స్‌లో పవర్ గ్రిడ్,టాటా మోటార్స్,టాటా స్టీల్, మారుతీ సుజుకీ ప్రధాన నష్టాల్లోఉన్నాయి.మరోవైపుటైటాన్,ఎయిర్‌టెల్, బజాజ్‌ఫైనాన్స్,మహీంద్రాఅండ్‌మహీంద్రా,ఎస్బీఐ షేర్లు లాభాలను నమోదు చేశాయి.